# తీర్పు

రచన : 'సూర్యం'

బ్రిడ్జిమీదనుంచి క్రింద నీళ్లల్లో ఏదో పడ్డట్టు 'దబ్' మని చప్పుడయ్యింది. చప్పుడు విని పదిమంది పరుగెత్తుకొచ్చారు. అందరూ బ్రిడ్జి మీదనుంచి నీట్లోకి చూస్తున్నారు. ఏమిటా పడిందని.

'మనిషిలా గున్నాడ'న్నా డొకాయన.

చొక్కా విప్పి మరొకాయన గెంతేడు నీళ్లలోకి, మరో మూడు నిమిషాల కొకమనిషిని పైకి లాక్కొచ్చాడు. అక్కడ చేరిన మనుష్యులందరూ తలొక ఉపచర్యచేసేరు. అతడు మెల్లగా లేచి కూర్చున్నాడు.

'నన్ను మళ్ళీ ఎందుకు బ్రతికించేరు. ఆత్మహత్య చేసుకుందా మనుకున్నా నే' అన్నాడు హీన స్వరంతో.

---

పోయే గానచరణమో, చిక్కి శిల్పావశిష్ట మైన అతని దేహంలో ఏదో భరింపరాని చలనాన్ని రేకెత్తించి అతణ్ణి ఆందోళనతో అల్లకల్లోలం చేస్తుంది. అలాంటి సమయాల్లో అతను గుండె పట్టుకొని ఉండి పోతాడు. ఏకాంతంలోకి పోయి గ్రుడ్ల నీరు గ్రక్కుతాడు. అతను చెయ్యాలనుకొన్న, చెయ్యకుండా మిగిలిపోయిన, ఉన్నతమైన పనులు జ్ఞప్తికి తెచ్చుకొని ఒక్కసారి అడవిలో ఏకాకి అరచే లాగ వాపోతాడు—

"నేను ప్రపంచపు ఏకమాత్ర అభాగ్య జీవిని. నా జీవితం బీటు వారింది. నా జీవితపు పునాదు కదలిపోయింది. నా ఆశలు బుగ్గిపాలయినై. నా ఆదర్శాలు, నా అమూల్యగుప్త మనోవాంఛలు నాకు అందని పళ్లయి పోయాయ్. ప్రపంచకపు మూరుమూలల్లో తొట్రుపాటుతో త్రుంగిపోతున్నా. నా శారీరక మనః శక్తులు కృశించిపోతున్నాయ్..."...

ఆమాటవిని పక్కనున్న పోలీసాకడు దగ్గరకొచ్చాడు. 'ఏయ్! నువ్వు పోలీసు స్టేషనునికి నడు ముందు' అన్నాడా పోలీసాయన తెచ్చిపెట్టుకున్న అధికార స్వరంతో.

ఏంబాబూ, యెందుకు పోలీసు స్టేషనుకి? నేనేం చేశానని.

'నీకదంతా చెప్పడం అవసరం, పద ముందు స్టేషనుకి' అని గెంటుకుపోయాడు ఎర్రటోపీ లాయన. మర్నాడు ఆ యువకుడు, న్యాయాధిపతి ముందు నించున్నాడు.

'ఏం చెప్పుకుంటావో చెప్పుకో' అన్నాడు న్యాయాధిపతి రెట్టించిన సహజకంఠంతో.

ప్రభూ! నేను ఆకలిచేత మాడిపోతున్నాను. నాలుగురోజులనుండి తిండి...'

'ఏయ్! ఇది కోర్టు-ము పెట్టుకునే స్థలం కాదు. నీసంగతేమిటో తేల్చు' అని గర్జించేడా పెద్దమనిషి కుర్చీలోంచే.

'నేను ముష్టడగడం లేదు బాబూ, నాలుగు రోజులు తిండిలేక మలమలమాడేను. ముష్టి తిన స్థితికూడా వచ్చింది బాబూ నాబ్రతుకు చివరకి ఎవర్నడినా ఒక్క కానీకూడా యిచ్చిన పాపాన్న పోలేదు. ప్రాణం విసిగిపోయింది బాబూ, బ్రతుకుండేకన్న ఎందులో నన్నా పడిచస్తే మేలనిపించింది. అంచేత ఆత్మహత్యకి పూనుకున్నాను. నదిలో దూకేశాను.'

'ఆఁ! ఆత్మహత్యా? ఇంకేమీ చెప్ప నక్కర లేదులే. నీ కాత్మహత్యా నేరం క్రింద కోర్టువారు వందరూపాయలు జరిమానా విధించడమైంది' అని గిరుక్కున తిరిగి వెళ్లిపోయాడు న్యాయాధికారి.

"ఓ, మా గొప్పతీర్పు, తిండిలేక చస్తుంటే వందరూపాయలు జరిమానాలు!!" అంటూ కూలబడిపోయాడా యువకుడు.

అక్కడున్న వారంతా న్యాయాధికారి చెప్పిన తీర్పుకి ఒకళ్లముఖా లొకరు చూసుకున్నారు.